(రేపటి సంచికలో మరో కథనం)




## సిఎస్ఐ మెదక్ డయాసిస్‌లో...

# అవినీతి రాబంధులు!?

## అప్రతిష్టపాలవుతున్న మెదక్ డయాసిస్

- డిచ్‌పల్లి మెడికల్ కళాశాల భాగోతంతో వెలుగులోకి..
- మెడికల్ బోర్డు కన్వీనర్ దయానంద్‌పై అవినీతి ఆరోపణలు
- ఒక వ్యక్తికి కళాశాల లీజు.. మరో వ్యక్తిని డైరెక్టర్‌గా నియామకం
- చక్రం తిప్పిన బోర్డు కన్వీనర్ ?
- భారీ స్థాయిలో చేతులు మారినట్లు ఆరోపణలు ?
- లీజుకు ఇవ్వలేదని డయాసిస్ లేఖ
- మౌనం వహిస్తున్న డయాసిస్ పెద్దలు

### అభాసుపాలవుతున్న మెదక్ డయాసిస్...

సిఎస్ఐ మెదక్ డయాసిస్ నేతృత్వంలో విద్య, వైద్య రంగాల్లో ఎంతో విశిష్ట సేవలు అందించింది. అయితే డయాసిస్‌లోని కొందరు స్వార్థం వల్ల అప్రతిష్టపాలవుతుంది. ఇప్పటికే వెస్లీ విద్యాలయాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన సిబ్బందికి రావాల్సిన బకాయిలను చెల్లించకుండా సతాయింపులకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. జీవితకాలం కష్టపడి వెస్లీ విద్యాలయాలను ఉన్నత స్థానంలో నిలిపిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి గ్రాట్యుటీ రాక ఎదురు చూసి మరణించిన వారు ఉన్నారు. మరికొందరు కోర్టుల్లో కేసులు వేసి పోరాటం సాగిస్తున్నారు. ఈ విషయంలో సిరి దినపత్రిక పలు కథనాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. తాజాగా డిచ్‌పల్లి మెడికల్ కళాశాల విషయంలో సైతం పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి రావడంతో మెదక్ డయాసిస్ ప్రతిష్ట దిగజారుతుందని పలువురు క్రిస్టియన్ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో మెదక్ డయాసిస్ గురువులు, సంఘ పెద్దలు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే. ఇలావుండగా ఈ విషయమై మెడికల్ బోర్డు కన్వీనర్ దయానంద్‌ను సిరి వివరణ కోరగా ప్రకటన ద్వారా వెల్లడిస్తామని సమాధానమిచ్చారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) సిఎస్ఐ అంటే నమ్మకానికి, సేవకు ప్రతీక. ఆధ్యాత్మిక బోధనల ద్వారా ఏసుక్రీస్తు సంకల్పాన్ని భక్తులకు వివరించే అయ్యవార్లు అభాసుపాలవుతున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని క్రిస్టియన్ మెడికల్ కళాశాల (ప్రస్తుతం నర్సింగ్ కళాశాలగా నడుస్తుంది) బోర్డు ప్రతినిధుల వ్యవహారం రచ్చకీడ్చారు. ఈ వ్వహ◌ారంపై మెదక్ డయాసిస్ పరిధిలోని ప్రజలు నివ్వెరపోతున్నారు. ఈ కళాశాలలో చైర్మన్ హోదాలో ఉన్న షణ్ముకలింగం మెడికల్ కళాశాల, ఆసుపత్రిని నిర్వహిస్తుండగా అతనికి సంబంధం లేకుండా అజ్జ శ్రీనివాస్ అనే వ్యక్తిని డైరెక్టర్‌గా నియమకం చేశారు. దీంతో ఇరువురి మధ్య విబేధాలు పొడచూపాయి. ఒకరిపై ఒకరు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోపణలు చేసుకుంటూ కేసులు కూడా నమోదు చేసుకున్నారు. ఒక్కసారిగా ఈ వ్యవహారం బయటపడడంతో అసలు డయాసిస్‌లో జరుగుతున్న అవినీతి భాగోతం బయటపడింది.

### రూ. కోట్లల్లో చేతులు మారాయా ?

మెదక్ డయాసిస్ కు చెందిన మెడికల్ బోర్డులో దయానంద్ అనే వ్యక్తి కన్వీనర్‌గా ఉన్నారు. డిచ్‌పల్లిలో క్రిస్టియన్ మెడికల్ కళాశాలను షణ్ముకలింగం అనే వ్యక్తికి దయానంద్ ఎంఓయు చేశారు. దీంతో కళాశాల చైర్మన్‌గా షణ్ముకలింగం కళాశాలను నడిపిస్తున్నారు. ఇదే సమయంలో అజ్జ శ్రీనివాస్ అనే వ్యక్తిని కళాశాల గౌరవ డైరెక్టర్‌గా మెడికల్ బోర్డు కన్వీనర్ దయానంద్ నియమించడంతో అసలు కథ ప్రారంభమైంది. ఒక వ్యక్తికి లీజుకు ఎంవోయు చేసిన తర్వాత మరో వ్యక్తిని డైరెక్టర్‌గా నియమించడం వెనుక పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి కర్త, కర్మ బోర్డు కన్వీనర్ దయానంద్ అనేది ప్రచారం సాగుతోంది. ఇలావుండగా షణ్ముకలింగంకు లీజు ఎంఓయూలో కన్వీనర్ దయానంద్‌తో పాటు సభ్యుడు రావుల సామ్సన్ సంతకం ఉండగా, అజ్జ శ్రీనివాస్ నియామకంలో మాత్రం దయానంద్ సంతకం మాత్రమే ఉంది. ఈ వ్యవహారం ఇలావుండగా అజ్జ శ్రీనివాస్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని చైర్మన్ షణ్ముకలింగం విలేకరుల సమావేశంలో వెల్లడించడం, తదనంతరం అజ్జ శ్రీనివాస్ సైతం చైర్మన్ అవినీతికి పాల్పడ్డాడని చెప్పడంతో బోర్డు కన్వీనర్ దయానంద్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.





भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL

తెలంగాణ तेलंगाना TELANGANA AZ 998850

Tran Id: 241011192000099747
Date: 11 OCT 2024, 07:27 PM
Purchased By:
SHANMUGAM MAHA LINGAM
S/o SHANMUGAM
R/o HYDERABAD
For Whom
M/S. INTEGRATED MEDICAL SCIENCES & RESEARCH PVT. LTD.,

VOTOOKUR KALPANA
LICENSED STAMP VENDOR
Lic. No. 15-02-010/2014
Ren.No. 15-02-043/2023
Plot No. 84, Kuntloor,
Hayathnagar Mandal, Ranga
Reddy District
Ph 9133245878

MEMORANDUM OF UNDERSTANDING

This Memorandum of Understanding (MOU) is made for the Academic Business Agreement and entered into on this day Thursday 31st October, 2024 at Hyderabad in Telangana State

BY AND BETWEEN

M/s Integrated Medical Sciences & Research Pvt. Ltd., having its registered office at No.105, Second Floor, Prashasan Nagar, Road No.18, Jubilee Hills, Hyderabad- 500096, represented by the Chairman & Managing Director-Shri. Dr. Shanmugam Mahalingam, S/o late Sri. V. Shanmugam, aged 72 years, #103, Pragathi Vihar, Lodi Road, New Delhi 110003 and its Director Sri. Manohar Rao Bompally, S/o. Surya Rao, aged 65 years,#8-3-833, Phase-II, Kamalapuri, Srinagar Colony, Hyderabad-

DR.K.DAYANAD
EXECUTIVE COMMITTEE MEMBER
CONVENER,MEDICAL BOARD
CSI MEDAK DIOCESE

Authorised Signatory
M/s. Integrated Medical Sciences & Research Pvt. Ltd.
No.105, Road:18, Prashasan Nagar

For First Party

(Dr.Shanmugam Mahalingam) 31.10.24
Authorised Signatory
M/s Integrated Medical Sciences & Research Pvt. Ltd., Hyderabad 500096

(Manohar Rao Bompally)
Authorised Signatory
M/s Integrated Medical Sciences & Research Pvt. Ltd., Hyderabad 500096

For Second Party

(Dr.Karre Dayanand Karunakar)
Authorised Signatory &
EC Member & Medical Board
Medak District-502303

(Mantri Solomon Raju)
Authorised Signatory
EC Member & Property Secretary
Nizamabad District-503122

In witness where of the above Parties hereto has signed this MOU for Business Academic Agreement between them at Hyderabad on the date mentioned above, in the presence of following attesting witnesses.

Witnesses:

1. (P. DAYACHARI)
105, Prashasan Nagar, J.Hills, Hyderabad.

2. R. SAMSON JAYAKER
FLAT. NO. 301, PAVAN ENCL
MANOVIKAS NAGAR
BOWENPALLY-9.

### దయానంద్‌కు డయాసిస్ అనుమతులు ఉన్నాయా ?

మెదక్ డయాసిస్ పరిధిలో ఉన్న మెడికల్ బోర్డు కళాశాలను షణ్ముక లింగంకు లీజుకు ఎంవోయూ చేసే అధికారం కన్వీనర్ దయానంద్‌కు ఉన్నాయా అనేది సందిగ్ధంగా మారింది. ఒకవేళ అనుమతి ఉంటే లీజుకు ఇచ్చిన తర్వాత గౌరవ డైరెక్టర్‌గా అజ్జ శ్రీనివాస్‌ను నియమించేందుకు దయానంద్‌కు ఎవరు అనుమతి ఇచ్చారనేది ప్రశ్న. అసలు దయానంద్‌కు ఆ అధికారం ఉందా అనేది తేలాల్సి ఉంది. మరోవైపు కళాశాలను షణ్ముక లింగంకు లీజుకు ఇవ్వలేదని మెదక్ డయాసిస్ పెద్దలు లేఖ విడుదల చేయడం కొసమెరుపు. దీంతో మెదక్ డయాసిస్‌కు తెలియకుండానే, అనుమతి లేకుండానే కన్వీనర్ దయానంద్ తన ఇష్టానుసారంగా లీజుకు ఎంవోయు చేయడం, డైరెక్టర్‌ను నియమించడం జరిగిందని స్పష్టమవుతోంది. అసలు ఈ వ్యవహారమంతా మెదక్ డయాసిస్ పెద్దలు తెలిసే చేశారా లేక వారి అనుమతి లేకుండానే కోట్ల రూపాయల వ్యవహారం నడిచిందా అనేది తేలాల్సి ఉంది.